2500 విగ్రహాలు.. మూడు నిమజ్జన కేంద్రాలు

- నగరంలో గణేశ్ నిమజ్జనోత్సవానికి భారీగా ఏర్పాట్లు
- అధికారులకు ప్రత్యేక విధుల కేటాయింపు

కార్పొరేషన్, సెప్టెంబర్ 14: కరీంనగర్‌లో వినాయక నిమజ్జనోత్సవాలకు నగరపాలక సంస్థ భారీగా ఏర్పాట్లు చేస్తున్నది. ఈ ఏడాది కూడా మూడు ప్రాంతాల్లో నిమజ్జన పాయింట్లను ఏర్పాటు చేయగా, వచ్చిన వినాయక ప్రతిమలను పూర్తిస్థాయిలో నిమజ్జనం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నది. రూ.67 లక్షలతో నగరంలో నిమజ్జనోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టింది. ముఖ్యంగా డివిజన్లలో ఇటీవల వర్షాలకు గుంతలు పడిన రోడ్లలో మరమ్మతు పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నారు. మానకొండూర్, చింతకుంట, కొత్తపల్లి నిమజ్జన పాయింట్లతో పాటు టవర్‌సర్కిల్ వద్ద ఉత్సవ శోభాయాత్రకు సంబంధించిన ఏర్పాట్లు భారీగా చేపడుతున్నారు.

అధికారులకు విధుల కేటాయింపు

నగరపాలక సంస్థ చేపడుతున్న నిమజ్జన ఏర్పాట్ల కోసం నగరపాలక ఇంజినీరింగ్, శానిటేషన్ అధికారులకు ప్రత్యేకంగా బాధ్యతలు కేటాయించారు. వీరు 16వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 17న నిమజ్జనం పూర్తయ్యేంత వరకు విధులు నిర్వహించనున్నారు. నగరంలో 2500 వినాయక ప్రతిమలు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. ఆయా వినాయకులు మూడు వైపులా నిమజ్జనం జరిగేలా చర్యలు చేపడుతున్నారు. మానకొండూర్ నిమజ్జన కేంద్రం వద్ద డీఈ లచ్చిరెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఈ ప్రాంతంలో తాగునీటి సదుపాయాలు, లైటింగ్, క్రేన్స్, తాత్కాలిక టాయిలెట్స్ తదితర ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే కొత్తపల్లి వద్ద డీఈ టి.శ్రీనివాస్‌కు, చింతకుంట వద్ద ఏఈ గంగాధరకు, టవర్‌సర్కిల్ వద్ద డీఈ ఓం ప్రకాశ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ పనులను పర్యవేక్షించే బాధ్యతను ఈఈ రొడ్డ యాదగిరి అప్పగించారు. అలాగే నిమజ్జన ఉత్సవాల పారిశుధ్య పనులకు సంబంధించి పూర్తిస్థాయిలో పర్యవేక్షణ బాధ్యతలు అసిస్టెంట్ కమిషనర్ వేణుమాధవ్‌కు అప్పగించగా, శానిటరీ సూపర్ వైజర్ రాజమనోహర్‌కు పూర్తిస్థాయిలో క్లీనింగ్ బాధ్యతలు ఇచ్చారు. మానకొండూర్ వద్ద పారిశుధ్య పనుల బాధ్యతలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ వి.శ్రీధర్, ఆర్.మహేందర్, జవాన్లు నాగరాజు, భిక్షపతి, పుర్ణంస్వామి, ఎస్.శ్రీనివాస్, ఎస్.అనిల్‌కుమార్, ఎం.భాస్కర్‌కు అప్పగించగా, కొత్తపల్లి పాయింట్ వద్ద ఇన్‌స్పెక్టర్లు నరోత్తంరెడ్డి, కుమారస్వామి, జవాన్లు బి.గోపాల్, మల్లేశం, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, మల్లేశానికి కేటాయించారు. అలాగే చింతకుంట వద్ద ఇన్‌స్పెక్టర్లు జి.శ్రీనివాస్, బి.వెంకన్నకు, జవాన్లు ప్రసాద్, ఆనంద్ కుమార్, నరహరి, రజినీకర్, రాంచందర్, నాగరాజుకు, టవర్‌సర్కిల్ వద్ద ఇన్‌స్పెక్టర్ వై.శ్రీనివాస్, జవాన్లు చిరంజీవి, అమర్, నరేందర్‌కు అప్పగించారు.

ఆటో సంఘర్షణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

వీణవంక, సెప్టెంబర్ 14: రవాణారంగ కార్మికుల సమస్యలపై ఈ నెల 23 నుంచి నిర్వహించ తలపెట్టిన ఆటో సంఘర్షణ యాత్రను విజయవంతం చేయాలని ఆల్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పున్నం రవి కోరారు. ఈ మేరకు ఆల్ డ్రైవర్స్ యూనియన్, పబ్లిక్, ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఆటో సంఘర్షణ యాత్ర పోస్టర్‌ను మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చెలకాని శ్రీనివాస్, ట్రాన్స్‌పోర్టు నాయకులు దండు నరసింహ స్వామి, అనంతోజు రమేశ్, కంకణాల వాసుదేవరెడ్డి, ఆటోస్టాండ్ అడ్డా డ్రైవర్లు పులిపాక మల్లేశం, మహేశ్‌కుమార్, డి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపీకి తీవ్రగాయాలు

హుజూరాబాద్ రూరల్, సెప్టెంబర్ 14: తుమ్మనపల్లి గ్రామానికి చెందిన గొడిశాల సదానందం శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ద్విచక్రవాహనంపై జమ్మికుంట నుంచి హుజూరాబాద్ వైపు వస్తుండగా చెల్పూర్ సమీపంలో ఎదురుగా వస్తున్న మరొక ద్విచక్ర వాహనం ఢీకొన్నది. ఈ ప్రమాదంలో సదానందంకు తీవ్ర గాయాలు కాగా, హుజూరాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్పించారు.

గుంతల రోడ్డుకు స్వచ్ఛందంగా మరమ్మతులు

కార్పొరేషన్, సెప్టెంబర్ 14: కరీంనగర్ నగరపాలక సంస్థ 32వ డివిజన్‌లో రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయి స్థానికులు ఇబ్బందులు పడుతుండడంతో మరమ్మతుల కోసం స్థానిక బీజేపీ నాయకురాలు బండారి గాయత్రీ దేవి, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి పూర్తిగా గుంతలమయమైనా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో వారు సొంత ఖర్చులతో మరమ్మతులు చేశారు. రహదారిపై ఉన్న గుంతలను కాంక్రీట్ డస్ట్‌తో పూడ్చివేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తాడూరి కిరణ్ రెడ్డి, శ్రీనివాస్, వినోద్, అభిలాష్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936

NTW-326316

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571

9182 777 189

గణేశ్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

- శోభాయాత్రలో డీజేల వినియోగం, పటాకుల వాడకంపై నిషేధం
- కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి

మాట్లాడుతున్న సీపీ అభిషేక్ మొహంతి

రాంనగర్, సెప్టెంబర్ 14: జిల్లాలో సోమవారం జరుగనున్న గణేశ్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా శోభాయాత్ర రూట్‌లు, నిమజ్జన కేంద్రాలు మానకొండూరు చెరువు, కొత్తపల్లి చెరువు, చింతకుంట కెనాల్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ, గణేశ్ శోభాయాత్రలో డీజేల వినియోగంతోపాటు పటాకులు కాల్చడంపై నిషేధం విధించామన్నారు. అలాగే శోభాయాత్రలో పాల్గొనే భక్తులు ఆయుధాలను ప్రదర్శించొద్దని, ఇతరులను గాయపరిచే వస్తువులు కలిగి ఉండకూడదని తెలిపారు. విద్వేషపూరిత నినాదాలు, ప్రసంగాలు చేయడం, పాటలు వినియోగించడం లాంటివి చేయొద్దన్నారు. ఈ నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, మతసామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించుకోవాలని సూచించారు.

నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్, సెప్టెంబర్ 14: గణేశ్ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. శనివారం మానకొండూర్ పెద్దచెరువును పరిశీలించి. నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. మానకొండూర్ చుట్టుపక్కల గ్రామాలతో పాటు కరీంనగర్ నుంచి అధిక సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనానికి తరలి రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సీఐ స్వామి, మానకొండూర్ ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరి రవి, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గోవర్ధన రాఘవీయం స్మృతి సంచిక ఆవిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 14: జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో సంస్కృతాంధ్ర పండితుడు, ప్రముఖ జ్యోతిష విద్వాంసుడు, దివంగత గోవర్ధన రాఘవాచార్యులు కుమారుడు గోవర్ధన వెంకట శేషాచార్యులు, దబ్బేట రాజా రామ్ మోహన్ శర్మ సమన్వయంలో ఉపాధ్యాయుడు, పండితుడు కృష్ణ మాచార్యులు సభాధ్యక్షతన గోవర్ధన రాఘవీయం స్మృతి సంచిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ గండ్ర లక్ష్మణ్ రావు హాజరై పుస్తకావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సంస్కృత పండితుల గురించి నవ సాహితీ ప్రియులకు తెలియాల్సి ఉన్నదన్నారు. రాఘవాచార్యులు పండిత జీవితం స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాద్ రావు, గౌరవ అతిథులుగా జగిత్యాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కల్వకుంట రామకృష్ణ, సాహితీ గౌతమి అధ్యక్షుడు నంది శ్రీనివాస్, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు గాజుల రవీందర్, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు కొత్త అనిల్ కుమార్ హాజరయ్యారు. ఇక్కడ అనంతాచార్య, సముద్రాల వేణుగోపాలాచార్యులు, నీలగిరి అనిత, ఆముక్తమాల్యద, రేగులపాటి విజయలక్ష్మి, కాండూరి వెంకటేశ్వర్లు, గంగుల శ్రీకర్, విలాసారం రవీందర్, దామెరగుంట శంకరయ్య, సీవీ కుమార్ పాల్గొన్నారు.

అయ్యా.. మా కల్వల చెరువు మంచిగయితదా!

- మంత్రి పొన్నంను అడిగిన రైతు

వీణవంక, సెప్టెంబర్ 14: 'అయ్యా.. మా కల్వల చెరువు మంచిగయితదా, గండిపడి నీళ్లు అట్టిగపోతన్నయ్.. అని మండల కేంద్రానికి చెందిన రైతు కోరె మొండయ్య మంత్రి పొన్నం ప్రభాకర్‌ను అడిగారు. శనివారం మండల కేంద్రంలోని టీ టైప్స్ వద్ద నాయకులు, కార్యకర్తలతో మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ టీ తాగుతుండగా, అక్కడే ఉన్న కోరె మొండయ్య కల్వల ప్రాజెక్ట్ గురించి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి.. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చూసుకుంటారని తెలుపగా, చెరువు మరమ్మతులు త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. వారి వెంట స్థానిక నాయకులు సాహెబ్ హుస్సేన్, ఐలయ్య, జైపాల్‌రెడ్డి, కుమార్ తదితరులు ఉన్నారు.

ప్రత్యేక పూజలు.. అన్నదాన దానాలు

శంకరపట్నం, సెప్టెంబర్ 14: మండలంలోని కన్నాపూర్, గద్దపాక గ్రామాల్లోని వినాయక మండపాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. గద్దపాక వినాయక మండపంలో అన్నదానంలో పాల్గొన్నారు. ఆయా భజన మండళ్ల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

కార్పొరేషన్, సెప్టెంబర్ 14: నగరంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 33, 34, 53వ డివిజన్లలో శనివారం పలు వినాయక మండపాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో మేయర్ సునీల్‌రావు పాల్గొన్నారు. భగత్‌నగర్ అయ్యప్ప టెంపుల్ సమీపంలో గల ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో, బజరంగ్‌దళ్ యూత్ ఆధ్వర్యంలో , కార్పొరేటర్ తుల శ్రీదేవీచంద్రమౌళితో కలిసి కశ్మీర్‌గడ్డలో, పోలీస్ క్వార్టర్స్ సమీపంలో మహదేవ్ యూత్ ఆధ్వర్యంలో, గోదాంగడ్డలో గణేశ్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, వినాయకుడి ఆశీస్సులు నగర ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో మండప నిర్వాహకులు నరేందర్, ఉయ్యాల శ్రీనివాస్, కృష్ణ, జితేందర్, వెంకటయ్య, ఆలకుంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గణేశుడికి 108 నైవేద్యాలు

భక్తులు సమర్పించిన నైవేద్యాలు

తిమ్మాపూర్, సెప్టెంబర్ 14: మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో గడివాడ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి భక్తులు 108రకాల నైవేద్యాలు సమర్పించారు. అర్చకులు శేషాద్రిచార్యులు ప్రత్యేక పూజలు చేశారు.

విధులకు ఆటంకంపై కలిగించిన ఒకరిపై కేసు

చొప్పదండి, సెప్టెంబర్ 14: పోలీసుల విధులకు ఆటంకం కలిగించినందుకు ఓ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ అనూష తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం అర్ధరాత్రి డయల్ 100కు వచ్చిన కాల్ మేరకు హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, హోంగార్డు ఎల్లయ్య గుమ్లాపూర్‌కు గ్రామానికి చేరుకోగా, గ్రామానికి చెందిన కోలపురి విజయ్ వారితో దురుసుగా ప్రవర్తించడంతో పాటు విధులకు ఆటంకం కలిగించాడు. హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ ఫిర్యాదు మేరకు కోలపురి విజయ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎమ్మెల్సీగా గెలిపిస్తే రూపాయికే బీమా పాలసీ చేయిస్తా: రవీందర్‌సింగ్

కార్పొరేషన్, సెప్టెంబర్ 14: తనను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే అర్హులైన పట్టభద్రులందరికీ ఒక్క రూపాయికే హెల్త్, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీలు చేయిస్తానని మాజీ మేయర్ రవీందర్‌సింగ్ పేర్కొన్నారు. శనివారం కరీంనగర్‌లోని పలు ప్రయివేట్ విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలో జరుగబోయే కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ స్థానం నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తానని తెలిపారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పట్టభద్రులు ఈనెల 30 నుంచి ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలు విద్యాసంస్థల ప్రతినిధులతో పాటు బీఆర్ఎస్ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, గొట్టం మహేశ్, పొన్నం అనిల్ గౌడ్ పాల్గొన్నారు.

ఇండిపెండెంట్‌గా అయినా పోటీ చేస్తా: నరేందర్ రెడ్డి

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 14: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గా అయినా పోటీ చేస్తానని అల్పోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని అల్పోర్స్ పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాబోయే గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలుస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బీఫామ్ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అవకాశం వస్తే ఎమ్మెల్సీగా మండలిలో తన వాయిస్ వినిపిస్తానన్నారు. రాజకీయ ఉద్యోగంలా కాకుండా విద్యావ్యవస్థకు నిస్వార్థ సేవ చేస్తానన్నారు. నిరుద్యోగాన్ని రూపుమాపడానికి కృషి చేసేందుకు అవకాశం ఇవ్వాలని నరేందర్ రెడ్డి కోరారు.

గురుకులాల విశ్రాంత సిబ్బందిపై నిర్లక్ష్యమెందుకు?

కలెక్టరేట్, సెప్టెంబర్ 14 : సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాల్లో విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందిపై ఉన్నతాధికారుల నిర్లక్ష్యమెందుకో చెప్పాలని సాంఘిక సంక్షేమ శాఖ పదవీ విరమణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొడుగం అంజయ్య డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని తన నివాసంలో నిర్వహించిన జిల్లా శాఖ సమావేశంలో మాట్లాడుతూ, ఆరునెలల కాలంలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాల్లో విధులు నిర్వహించిన 60 మంది వరకు ఉద్యోగ విరమణ పొందినా, ఇప్పటివరకు వారికి పెన్షన్ మంజూరు కాలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, రిటైర్ అయిన ఉద్యోగులకు విరమణ ప్రయోజనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో విశ్రాంత ఉద్యోగులు కొమురయ్య, నాగుల వీరేశం, జస్పాల్‌సింగ్, రఘుకుమార్, రేకుల రాజు, లయోల వెంకటేశంతో పాటు పలువురు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 14: నగునూర్ గ్రామంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఎంపీడీవో సంజీవరావు పరిశీలించారు. గ్రామంలోని వినాయక విగ్రహాలను స్థానిక పెద్ద చెరువులో నిమజ్జనం చేయనుండగా, పంచాయతీ ఆధ్వర్యంలో పరిసరాలను చదును చేయించడంతోపాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు అమరుల స్తూపాలకు నివాళి

చిగురుమామిడి, సెప్టెంబర్ 14: తెలంగాణ సాయుధ పోరాటవారోత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో అమరుల స్తూపాల వద్ద ఆదివారం శ్రద్ధాంజలి ఘటించి వారి త్యాగాలను స్మరించుకుంటామని సీపీఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మీరెడ్డి తెలిపారు. ఆదివారం ఇందుర్తి, గాగిరెడ్డిపల్లి, చిగురుమామిడి, రేకొండలో జరిగే కార్యక్రమాల్లో కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

జిల్లా వాసులకు బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డులు

లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న ట్రస్మా సభ్యులు

గంగాధర/ రామడుగు/మానకొండూర్ రూరల్, సెప్టెంబర్ 14 : ఆల్ ఇండియా ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ డిజిటల్ శాటిలైట్, ట్రస్మా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శనివారం అవార్డుల ఫంక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారంగంలో విశేష సేవలందించినందుకుగానూ జిల్లాకు చెందిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్‌కు అవార్డులు ప్రదానం చేశారు. గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద విద్యాలయం కరస్పాండెంట్ పి.లక్ష్మారెడ్డి, రామడుగులోని విన్నర్స్ విద్యాలయం, వెలిచాల శ్రీ సరస్వతీ హైస్కూల్ కరస్పాండెంట్లు పంజాల జగన్‌మోహన్‌గౌడ్, ఉప్పుల శ్రీనివాస్‌కు బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డులు అందజేశారు. మానకొండూర్ మండలం గంగిపల్లి శ్రీసరస్వతీ విద్యాలయం కరస్పాండెంట్ రంగు శ్రీనివాస్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం చేశారు. వారిని ట్రస్మా రాష్ట్రశాఖ బాధ్యుడు యాదగిరి శేఖర్‌రావు, జిల్లా బాధ్యులు సత్కరించి అభినందించారు.

ఎస్జీఎఫ్ క్రీడా పోటీల్లో వాణీనికేతన్ విద్యార్థుల ప్రతిభ

ఖోఖో పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వాణీనికేతన్ విద్యార్థులు

కొత్తపల్లి, సెప్టెంబర్ 14 : జిల్లా కేంద్రంలోని డా. బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఈ నెల 10 నుంచి 13 వరకు జరిగిన 68వ ఎస్జీఎఫ్ కరీంనగర్ అర్బన్ మండల స్థాయి క్రీడాపోటీల్లో వాణీనికేతన్ ఇంగ్లిషు మీడియం విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపారు. అండర్-14, 17 ఖోఖో విభాగంలో పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానం సాధించడంతో పాటు ఎనిమిది మంది విద్యార్థులు జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల డైరెక్టర్ రేణుక, ప్రిన్సిపాల్ కోట లక్ష్మారెడ్డి, పీఈటీలు అనిల్, అనిత, రజిత, స్వప్న, కిడ్స్ కేర్ ఇన్‌చార్జి జె. సందీప్‌జేసన్, ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే పాఠశాలలో శనివారం జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయులు హిందీ భాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వింధ్యావాలీలో గ్రీన్ డే సంబురాలు

కొత్తపల్లి, సెప్టెంబర్ 14 : స్థానిక మెహర్‌నగర్‌లోని వింధ్యావాలీ ఉన్నత పాఠశాలలో శనివారం గ్రీన్ డేను ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులు గ్రీన్ డే సందర్భంగా ఆకుపచ్చని దుస్తులు ధరించి ఆకుపచ్చని బెలూన్లు చేత పట్టుకుని వివిధ రకాల ఆకులు, ఫలాలు, చిత్రాలను తయారుచేసి పరిసరాలను మరిపింప చేశారు. పర్యావరణ పరిరక్షణ హరితహారంపై పిల్లలలో అవగాహన కలిగించడానికి ఈ గ్రీన్ డే ఎంతో దోహదపడుతుందని పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశ్‌రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ పృథ్వీరావు, ప్రిన్సిపాల్ ప్రశాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు పారమిత పాఠశాల విద్యార్థులు

కొత్తపల్లి, సెప్టెంబర్ 14 : ఈ నెల 15 నుంచి హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో జరిగే 22వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి యోగా చాంపియన్‌షిప్ పోటీలకు స్థానిక పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సీహెచ్ శ్లోకశ్రీ, కె. అవిజ్ఞ, జి. శ్రీహిత ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ తెలిపారు. వీరిని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్లు, అధ్యాపకులు అభినందించారు.

పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం జిల్లా కమిటీ

కొత్తపల్లి, సెప్టెంబర్ 14: తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం జిల్లా బాడీ ఎన్నికలు శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష కార్యదర్శులుగా గోదారి అజయ్‌కుమార్, కార్యదర్శిగా భూక్యా రమేశ్ ఎన్నికయ్యారు. అలాగే అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సుష్మితారెడ్డి, ట్రెజరర్‌గా అబ్దుల్ వాహిజ్, ఉపాధ్యక్షులుగా పవన్ సాయి, మధుమితరెడ్డి, వెంకటేశ్, సంయుక్త కార్యదర్శులుగా రాకేశ్, శ్రీనివాస్, మౌనిక, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మీసా మల్లికార్జున్, పబ్లిసిటీ సెక్రటరీగా రాజేశ్, ఈసీ మెంబర్లుగా రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, మమతారెడ్డి, రవి, సుష్మ, చంద్రశేఖర్‌ను ఎన్నుకున్నారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ఈ నూతన కార్యవర్గ ఎన్నికల్లో ఎన్నికల అధికారులుగా ఎంపీవోల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జగన్మోహన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి వ్యవహరించారు.

ప్రథమ చికిత్స దినోత్సవం

హౌసింగ్‌బోర్డుకాలనీ, సెప్టెంబర్ 14: జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలోని ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్ ఆపద సమయాల్లో, ప్రమాదాల బారిన పడ్డప్పుడు అత్యవసరంగా అందించే ప్రథమ చికిత్సలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎన్‌సీసీ కెడెట్లు కళాశాల నుంచి కోర్టు చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ కే కిరణ్‌జ్యోతి, ఏసీవో బీ సంపత్‌కుమార్, ఏవో బీ శ్రావణ్‌కుమార్, బి. రామేశ్వర్‌రావు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ ఎంపిక పోటీలకు స్పందన

కొత్తపల్లి, సెప్టెంబర్ 14 : జిల్లా కేంద్రంలోని డా. బిఆర్ అం